## జాగృతి పోరాటంతోనే అసెంబ్లీలో
# బీసీ రిజర్వేషన్ సాధించుకున్నాం

- సింగరేణి జాగృతి యూత్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిక్ షేక్
- జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను కలిసి కృతజ్ఞతలు


ఎమ్మెల్సీ కవితను కలిసిన సింగరేణి జాగృతి యూత్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిక్ షేక్

శ్రీరాంపూర్, మార్చి 18 : ఎమ్మెల్సీ కవిత బీసీ రిజర్వేషన్ పోరాటంతోనే ప్రభుత్వం దిగివచ్చి అసెంబ్లీలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో వేర్వేరుగా 42శాతం బీసీ బిల్లుల ఆమోదం పొందిందని సింగరేణి తెలంగాణ జాగృతి యూత్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిక్ షేక్ అన్నారు. ఇది జాగృతి విజయమని, ఎమ్మెల్సీ కవిత పోరాటం కృషి ఫలితమన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో సిద్దక్ షేక్ ఎమ్మెల్సీ కవతను కలిసి బీసీ బిల్లు సాధించుకోవడంపై కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో బీసీ బిల్లు సాధన, ఆమోదం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేశారన్నారు. జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత బీసీల చైతన్యం కోసం పోరాటాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం వల్లే బిల్లు ఆమోదం పొందిందన్నారు. బీసీ రిజర్వేషన్‌కు కృషి చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంలో కవితక్క ఎనలేని కృషి ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ మద్దతు తెలుపడం వల్లే ఏకగ్రీవంగా బీసీ బిల్లు ఆమోదం పొందిందన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కేంద్రాన్ని ఒప్పించి రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. పార్లమెంటులో ఆమోదం కోసం జాగృతి ఢిల్లీ కేంద్రంగా పోరాటానికి జాగృతి సిద్ధమవుతుందని తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే వేర్వేరు బిల్లులు

- జాగృతి నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న జాగృతి నాయకులు

బెల్లంపల్లి, మార్చి 18 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాట ఫలితంగానే బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి వేర్వేరు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జాగృతి నాయకులు అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గిందని, అందుకు ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలుతున్నామన్నారు. ఇది తెలంగాణ జాగృతి సాధించిన మరో భారీ విజయమని వారు అభివర్ణించారు. సుదీర్ఘకాలంగా దేశంలో అన్ని రకాల అన్యాయాలకు గురైన బీసీ సోదరులకు రిజర్వేషన్ల కోసం విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు వేర్వేరు బిల్లులను ప్రవేశ పెట్టడం స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని ముందే గుర్తించి వేర్వేరు బిల్లులు పెట్టాల్సిందేనని డిమాండ్ చేసింది ఎమ్మెల్సీ కవిత మాత్రమే అని గుర్తు చేశారు. బీసీ సంఘాలు తెలంగాణ జాగృతి వంటి సంస్థల ఒత్తిడి ఉద్యమంతోనే బీసీ రిజర్వేషన్లు కొలిక్కి వచ్చాయని అన్నారు. బీసీల కోసం బీసీలు మాత్రమే మాట్లాడాలనే కొందరి వాదన బీసీల గొంతును బలహీనపరచాలనే కుట్ర మాత్రమేనని ఆరోపించారు. బాధితుల పక్షాన అణగారిన వర్గాల పక్షాన జాగృతి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. సంపూర్ణంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు తెలంగాణ జాగృతి బీసీలకు అండదండగా ఉంటుందని తెలిపారు. బిల్లులు పాస్ అవుతున్న ఈ కీలక దశలో కేంద్రం మీద ఒత్తిడి పెంచేందుకు బీసీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బిల్లు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోకుండా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని పేర్కొన్నారు. రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు బీసీ సోదరుల పక్షాన జాగృతి ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు ఈట రాకేశ్, నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరి మౌనిక్, జాగృతి నాయకులు సల్ల సాయి కృష్ణారెడ్డి, రెడ్డవేణ శ్రీనాథ్, ముక్క సాయికుమార్, ఇందురి సాయి, బండారి రేవంత్, సుమంత్, మహంతి, సల్మాన్, వెంకట్, ప్రవీణ్, గుర్రాల సాయి పాల్గొన్నారు.


## 'ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ ఇవ్వలేం అనడం సమంజసం కాదు'

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 18: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన నాలుగు డీఏలను జూలై 2023 నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీని అడుగవద్దని అవి కావాలంటే నెల జీతం ఇవ్వలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైద్య శాంతికుమారి, కాంపల్లి ఉషన్న స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ టీఎస్ యూటీఎఫ్ కమిటీ సభ్యులు ఇందురావు, ప్రీతి, రమేశ్, హేమంత్ షిండే తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

**CHANGE OF NAME**
I, CHINTAWAR SMITA (Old Name) W/o. CHINTAWAR SANTOSH KUMAR R/o. H.No. 3-3-387/2, Near Bojjawar Temple, Brahmanwada, Adilabad is hereby change my name as **"CHINTAWAR SMITHA"** (New name) as per my all Identification Proofs Holding Passport No. G8267475 Dt.28.03.2008 to 27.03.2018, issued at Hyderabad, Hence Declared.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

### ఉపాధి హామీపనులు త్వరగా పూర్తిచేయాలి

నస్పూర్, మార్చి 18 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చేపట్టిన మెటీరియల్ కంపోనెంట్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద రూ.43 కోట్ల వ్యయంతో మెటీరియల్ కంపోనెంట్ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు రూ.22 కోట్ల పనులు పూర్తి చేశామన్నారు. జిల్లాలో 2050 పనులు మంజూరు కాగా ఇప్పటివరకు 1617 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగితా పనులను ఈ నెల 20లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో కిషన్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### భార్యాభర్తలపై దాడి కేసు

మంచిర్యాల అర్బన్, మార్చి 18: మంచిర్యాల జిల్లాకు చెందిన శ్రీరాముల శ్రీనివాస్, ఆయన భార్య మౌనికపై దాడి కేసు నమోదు చేసినట్లు మంచిర్యాల పట్టణ ఎస్ఐ కిరణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, వడ్డెర కాలనీకి చెందిన మహిళ కొత్తగట్టు పద్మ చేపల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. కాగా తన తమ్ముడైన శ్రీరాముల మల్లేశ్‌కు ఆమెకు మధ్య పాత గొడవలున్నాయి. ఇద్దరి మధ్య పొత్తులో ఏసీసీ ఏరియాలో ఒక ఇల్లు ఉంది. దీంతో తమ్ముడు అక్కను సంప్రదించకుండా ఒక గోడను నిర్మించాడు. గోడ కట్టిన ఖర్చు ఇవ్వమని ఈ నెల 11న ఐటీఐ సమీపంలో చేపల వ్యాపారం చేసుకుంటుండగా శ్రీరాముల శ్రీనివాస్ తన భార్య మౌనిక ఇద్దరు కలిసి పద్మతో గొడవపడి, బూతులు తిట్టారు. శ్రీరాముల శ్రీనివాస్ పక్కనే ఉన్న కుర్చీతో తన అక్కపై దాడి చేసేందుకు రాగా పద్మ భర్త శ్రీనివాస్ అడ్డురావడంతో అతడికి గాయాలయ్యాయి. కాగా చంపుతానని బెదిరించారని కొత్తగట్టు పద్మ ఫిర్యాదు ఇవ్వగా, దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

### చెక్‌బౌన్స్ కేసులో జైలు శిక్ష, జరిమానా

మంచిర్యాల అర్బన్, మార్చి 18: చెక్‌బౌన్స్ కేసులో మంచిర్యాల రెడ్డికాలనీకి చెందిన తోట రామకృష్ణకు ఏడాది జైలు శిక్షతోపాటు రూ.12 లక్షల జరిమానా విధిస్తూ మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి కే నిరోషా తీర్పునిచ్చారు. 2017లో మంచిర్యాలకు చెందిన గుమ్మి జగన్నాథ్ రెడ్డి వద్ద నుంచి తోట రామకృష్ణ తన అవసరాల నిమిత్తం రూ.12 లక్షలను అప్పుగా తీసుకున్నాడు. తిరిగి చెల్లించకపోవడంతో జగన్నాథ్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. దీంతో మంగళవారం వివరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిరోషా ఏడాది జైలు శిక్షతోపాటు, రూ.12 లక్షలు తిరిగి చెల్లించాలని శిక్షను కరారు చేశారు.

### బాధిత కుటుంబానికి సేవాసమితి బాసట

బెల్లంపల్లి, మార్చి 18 : పెరకపల్లి గ్రామానికి చెందిన కుదిరే సరిత మెదడు వాపు వ్యాధితో బాధపడుతూ చికిత్సపొందుతుండగా, జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో రూ.27వేల చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి సభ్యులు అందజేశారు. ఇక్కడ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీశ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్‌కుమార్, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు మురుకూరి బాలజీ, సాంబారి నర్సయ్య, కందుల రాజన్న, సింగతి తిరుమల్, పూదరి నగేశ్ గౌడ్ తదితరులున్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్


ఆదర్శ పాఠశాలల పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి రూరల్, మార్చి 18: జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మందమర్రి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈనెల 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్లు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పనులను సందర్శించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్టర్లను పరిశీలించారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న రెండు పడకల గదుల ఇండ్ల పథకంలో భాగంగా జనవరి 28,2025న నిర్వహించిన లక్కీ డ్రాలో 560 రెండు పడకల గదులు ఇండ్లకు ఎంపికైన అర్హత గల 243 మంది లబ్ధిదారులకు తహసీల్దార్ సతీశ్‌తో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం సారంగపల్లిలోని నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ చర్యలను పరిశీలించారు. డంపింగ్ యార్డును సందర్శించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలు పరిశీలించారు. పొన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పొన్నారం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులల్లో అర్హుల వద్ద నుంచి రుసుం వసూలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

### పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 18: మరణించిన పోలీసు కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. ఈస్గం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన ఎండీ బషిరొద్దీన్ కుటుంబ సభ్యులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కో ఆపరేటివ్ సొసైటీ నుంచి వచ్చిన రూ.2 లక్షల 20 వేల విలువైన చెక్కును ఎస్పీ అందజేశారు. పోలీస్ శాఖ నుంచి రావాల్సిన ఇతర బెనిఫిట్స్‌ను త్వరలో అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, కో ఆపరేటివ్ కో ఆర్డినేటర్ జఫరొద్దిన్, ఆర్ఐఎంటీ అంజన్న తదితరులున్నారు.

### దళితుల అభివృద్ధికి బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలి

మంచిర్యాల అర్బన్, మార్చి 18: దళితుల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని జిల్లా నిర్మాణ బాధ్యులు దాగం మల్లేశ్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు మిట్టపల్లి పౌలు, జాడిపోచం, పొనగంటి యో సేపు, మొగిలి లక్ష్మణ్, కొంకుల రాజేశ్, గజ్జల తిరుపతి, సత్తయ్య, శాతం సుమన్, రాయమల్లు, గాజుల రవికుమార్, దానపెళ్లి ఆనంద్, కామెడీ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

### వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

కాసిపేట, మార్చి 18 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ సూచించారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు పరిశీలించి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఇక్కడ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, అధికారులున్నారు.

### ఎల్ ఆర్ఎస్ రాయితీపై అవగాహన కల్పించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 18: ఎల్ఆర్ఎస్ పథకం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం మండలంలోని బురుగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్‌తో కలిసి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తులు చేసుకొని క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని, 25 శాతం రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం పంచాయతీ పరిధిలోని నర్సరీని సందర్శించి మొక్కల నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మౌనిక, ఈజీఎస్ ఏపీఎం చంద్రశేఖర్, కార్యదర్శి శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

దహెగాం, మార్చి 18: మండలంలోని గెర్రె గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి లెండుగురె శ్యాంరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు షాకీర్, ఉపాధ్యక్షులు దందెర మల్లేశ్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ సర్పంచ్,ఉపసర్పంచ్ సందికట్ల రమేశ్, శివార్ల మల్లేశ్ తదితరులున్నారు.

### సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

మందమర్రి, మార్చి 18: సింగరేణిలో కొత్తగా ఉద్యోగంలో చేరుతున్న డిపెండెంట్లు సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ అన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 40 మంది మెడికల్ ఇన్‌వాలిడేషన్ డిపెండెంట్లకు జీఎం దేవేందర్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీవైపీఎం సత్యబోస్, ఓఎస్ రాజలింగు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్ తదితరులున్నారు.

### హామీలు అమలు చేయాలి

మందమర్రి, మార్చి 18: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సూపరింటెండెంట్ విశ్వేశ్వర్ రెడ్డికి ఆశ కార్యకర్తలు, నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, ఆశ కార్యకర్తలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లింపుతోపాటు సమస్యల పరిష్కారం కోసం దశల వారీ ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా సహాయ కార్యదర్శి దూలం శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు బ్రహ్మయ్య, తాటికొండ కవిత, జిల్లా కమిటీ సభ్యులు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

దహెగాం,మార్చి18: ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ కార్యకర్తలు తహసీల్దార్‌కు విన్నవించారు. ఈమేరకు మంగళవారం ఆశ కార్యకర్తల సంఘం మండలాధ్యక్షురాలు నాగుల శోభ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన చేస్తాం

మందమర్రి, మార్చి 18: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు యాపల్ ఏరియాలోని ఎస్సీ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. సీపీఎం బస్తీబాటలో భాగంగా మంగళవారం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి, పట్టణ నాయకుడు దూలం శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలు పరిశీలించారు.

### ఇండియా టుడేలో చోటు సాధించిన సత్యనారాయణ

నస్పూర్, మార్చి 18 : ఇండియా టుడే భారత దేశపు అత్యుత్తమ టాప్ 10 మార్గదర్శక వ్యక్తుల్లో పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ చోటు సాధించారు. విద్యా సంస్కర్తగా, ఆదర్శవంతమైన విద్యావేత్తగా, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా ఆయన విశేష సేవలందించినందుకు, ఆయన కృషిని ఇండియా టుడే మ్యాగ్జిన్ గుర్తించి చోటు కల్పించింది. ఈ సందర్భంగా సత్యనారాయణను పీఆర్‌టీయూ నాయకులు,హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అభిమానులు అభినందించారు.

### దరఖాస్తుల ఆహ్వానం

నస్పూర్, మార్చి 18 : జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపల్ బుచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న వారు అర్హులని, వివరాలకు 994901 5156లో సంప్రదించాలని కోరారు.

### వంకులంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు

రెబ్బెన, మార్చి 18: రాష్ట్రంలోనే కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం వంకులంలో మంగళవారం అత్యధికంగా 41.4 ఉష్ణోగ్రత నమోదయ్యింది. జిల్లాలో వంకులం తర్వాత మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 41.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది.

### జిల్లా అధికారులను కలిసిన ఆర్టీసీ డీఎం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 18: ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ మంగళవారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం ఎస్పీ శ్రీనివాసరావు, రవాణా శాఖాధికారి రామచంద్రనాయక్‌ను కలిశారు.

### స్కాలర్‌షిప్ చెక్కుల అందజేత

మందమర్రి, మార్చి 18: ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సింగరేణి మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ మంగళవారం మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. ఇక్కడ ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, కార్యాలయ సూపరిండెంట్ రాజలింగు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేశ్ తదితరులున్నారు.

### క్రీడా సామగ్రి పంపిణీ

మందమర్రి, మార్చి 18: కేఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు కలకుంట్ల సందీప్‌రావు పుట్టినరోజు వేడుకల సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులకు ట్రస్ట్ సభ్యులు ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఇక్కడ ట్రస్ట్ సభ్యులు ఎనగందుల సత్యనారాయణ, జంజిరాల వెంకటేశ్, రాము, బచ్చలి ప్రవీణ్ కుమార్, కుర్రె శ్రీనివాస్ తదితరులున్నారు.

### పరీక్షా సామగ్రి..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 18: జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల పాఠశాలలో దాదాపు 400 మంది విద్యార్థులకు ఏఎస్పీ చిత్తరంజన్ మంగళవారం పరీక్షా సామగ్రి పంపిణీ చేసి, పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుభాష్, పట్టణ సీఐ రవీందర్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

### వంద శాతం అక్షరాస్యత సాధించాలి


కాసిపేట, మార్చి 18 : కాసిపేట మండలాన్ని వంద శాతం అక్షరాస్యత మండలంగా సాధించాలని అదనపు పాలనాధికారి (రెవెన్యూ) మోతీలాల్ పేర్కొన్నారు. కాసిపేట మండలంలోని 22 పంచాయతీల్లో వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా విద్యా అభ్యాసన ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఇక్కడ వయోజన విద్యా పీడీ అజ్మీరా పురుషోత్తం నాయక్, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ భోజన్న, ఎంపీవో శేఖ్ సర్ఫర్ అలీ, ఐకేపీ ఏపీఎం వెంకటేశం, డీఆర్పీ బండ శాంకరి, జనార్దన్ తదితరులున్నారు.

### కార్మికులకు సీఎంపీఎఫ్ వివరాలివ్వాలి

శ్రీరాంపూర్, మార్చి 18 : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) జమ వివరాల చిట్టీలను వెంటనే అందజేయాలని కోరుతూ బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మంగళవారం గోదావరిఖనిలో సీఎంపీఎఫ్ కమిషనర్ శ్రీహరిని కలిసి వినతి పత్రం అందించారు. ఇక్కడ సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు మిట్టపల్లి మొగిలి, కలవేని స్వామి, బాపు, నీరటి సురేశ్, బీ సత్యనారాయణ, ఏ నరేశ్, మర్రి రాజగోపాల్, సమ్మయ్య, సీహెచ్ రవి తదితరులున్నారు.

## వెల్గనూర్‌లో యువకుడి ఆత్మహత్య

- అత్తింటి వేధింపుల వల్లే అంటూ సెల్ఫీ వీడియో


అంజన్న (ఫైల్)

దండేపల్లి, మార్చి18: దండేపల్లి మండలంలోని వెల్గనూర్ గ్రామానికి చెందిన యువకుడు కాంద్రపు అంజన్న (26) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దండేపల్లి ఎస్ఐ తహసినొద్దీన్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, అంజన్న కాసిపేట గ్రామానికి చెందిన శిరీషను మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి వారం రోజుల క్రితం పాప జన్మించింది. పాపను చూసేందుకు అంజన్న అత్తిగారింటికి వెళ్లాడు. అక్కడ అంజన్న భార్య శిరీష, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులంతా కలిసి తనను దూషించారని సెల్ఫీ వీడియో తీసుకొని ఇంట్లో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. అత్తింటివారి వేధింపుల వల్లే అంటూ సెల్ఫీ వీడియో ఆధారంగా మృతుడి తండ్రి భీమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### అటవీ సంరక్షణ అందరి బాధ్యత

మందమర్రి రూరల్, మార్చి 18: అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీపతి రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (మామిడిగట్టు) కే రమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని పొన్నారం గ్రామ సమీపంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు అటవీ సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఈద లింగయ్య, ఉపాధి హామీ కూలీలున్నారు.

### వ్యవసాయ యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

కెరమెరి, మార్చి 18: వ్యవసాయ యంత్రాల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి యుగంధర్ అన్నారు. మంగళవారం కెస్లాగూడలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాక్టర్‌తోపాటు బ్యాటరీ పవర్ ఆపరేటర్, రోటోవేటర్ వంటి యంత్రాలు సబ్సిడీపై అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటేశ్, సౌజన్య, స్వేత, ప్రభావతి, రైతు నాయకులు కుమ్రం నాణేశ్వర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య

జైపూర్, మార్చి 18: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివ్వారం గ్రామానికి చెందిన యువకుడు గెల్లు రాకేశ్ (26) మంగళవారం ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జైపూర్ అదనపు ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం, పొలానికి మందుకొట్టే విషయంలో గొడవ జరుగగా తల్లి పోసక్కను రాకేశ్ కొట్టినట్లు తెలిపారు. దీంతో తండ్రి సమ్మయ్య కుమారుడిని మందలించగా మనస్తాపం చెంది పొలం సమీపంలోని అటవీ ప్రాంతంలో తునికి చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### దొంగతనం కేసులో నిందితురాలికి రిమాండ్

లక్షెట్టిపేట, మార్చి 18 : పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన మహిళ కొత్త శ్యామల మెడలో బంగారు గొలుసు దొంగిలించిన నిందితురాలు సముద్రాల వసంతను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ అల్లం నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉండడాన్ని గమనించిన ఎదురింట్లో ఉండే నిందితురాలు వసంత పథకం ప్రకారం శ్యామల మెడలోని సుమారు 3తులాల బంగారు పుస్తెలతాడు లాక్కొని పరార్ అయ్యిందన్నారు. బాధితురాలు శ్యామల ఫిర్యాదు మేరకు పారిపోయిన మహిళను అదుపులోకి తీసుకొని గొలుసు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.

### రేచిని వారసంతకు వేలం

తాండూర్, మార్చి 18 : మండలంలోని రేచిని గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 సంవత్సరానికి గాను ప్రతి శుక్రవారం నిర్వహించే కూరగాయల సంతకు మంగళవారం వేలం పాట నిర్వహించారు. రేచిని కూరగాయల సంతకు తంగళ్లపల్లికి చెందిన మోమిన్‌అలీ రూ.32వేలకు వేలం పాటలో గెలుచుకున్నారు. ఈ వేలం పాటలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని వినతి

నస్పూర్, మార్చి 18 : సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందించాలని, అసంఘటిత కార్మిక రంగానికి బోర్డులు ఏర్పాటు చేయాలని, ఈపీఎఫ్ వేతన పరిమితిని 30 వేలకు పెంచాలన్నారు. ఇక్కడ నాయకులు రమేశ్, లక్ష్మణ్, స్వామి, ప్రభాకర్, లక్ష్మణ్, స్వామి, మొగిలి ఉన్నారు.

### దొంగకు మూడు నెలల జైలు

లక్షెట్టిపేట, మార్చి 18: దొంగతనం కేసులో మహారాష్ట్రకు చెందిన గంగాధర్ విట్టల్ గైక్వాడ్‌కు లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ 3 నెలల 9రోజుల సాధారణ జైలుశిక్ష విధించారని ఎస్ఐ సతీశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు గత సంవత్సరం 27/10/2024న ఆంధ్ర బోర్డర్‌లో రెండు ఇండ్లల్లో తాళాలు పగులకొట్టి 50వేలు నగదు 5వేల విలువైన ఇత్తడి సామగ్రిని దొంగిలించగా, బాధితురాలు నరేండ్ల లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ రామయ్య కేసు నమోదు చేసుకొని దొంగను కోర్టులో హాజరు పరుచగా జడ్జి శిక్ష ఖరారు చేశారని తెలిపారు. చాకచక్యంగా కేసు ఛేదించిన ఎస్ఐతో పాటు కోర్టు పీసీలను సీఐ నరేందర్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

### నేడు ఫ్యామిలీ డే

రెబ్బెన, మార్చి 18: బెల్లంపల్లి ఏరియా లోని గోలేటిటౌన్‌షిప్ లో గల సీఈఆర్ క్లబ్ లో బుధవారం సాయంత్రం ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహిస్తున్నామని సీఈఆర్ క్లబ్ గౌరవ కార్యదర్శి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి వీ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలకు గేమ్స్ నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు. వేడుకలకు అతిథులుగా ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు పద్మవి జయభాస్కర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి హాజరవుతారన్నారు. సీఈఆర్ క్లబ్ మెంబర్స్, వారి కుటుంబ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### ఇసుక అక్రమ తరలింపుపై దృష్టి సారించాలి

దహెగాం, మార్చి 18: ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయన్ని ఆమె సందర్శించారు. దహెగాం మండలం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదులు వెళ్లాయన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే పట్టుకొని కేసులు నమోదు చేయాలని తహసీల్దార్ కవితకు సూచించారు.

### ఆన్‌లైన్ బెట్టింగ్‌తో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 18: యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఎస్పీ డీవీ శ్రీనివాస రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్లైన్ యాప్‌లపై నిఘా పెట్టినట్లు తెలిపారు. ఆన్లైన్ బెట్టింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ఈ నెల 24,25,26 తేదీలలో కౌటాలలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. గ్రామానికి ఒక జట్టుకు అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు.

### గిరి గ్రామాల్లో సమస్యల పరిష్కరానికి కృషి

రెబ్బెన, మార్చి 18: గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ స్పష్టం చేశారు. రెబ్బెన మండలం సోనాపూర్ గిరిజన గ్రామంలో చేతిపంపు పనిచేయకపోవడంతో ఏఎస్పీ మరమ్మతు చేయించారు. ఇక్కడ సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్‌తో పాటు గ్రామస్తులున్నారు.

### కాసిపేట గనిపై గేట్ మీటింగ్

కాసిపేట, మార్చి 18 : మందమర్రి ఏరియాలోని కాసిపేట వన్ ఇంక్లైన్ గనిపై మంగళవారం ఏఐటీయూసీ గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్‌కు బొగ్గు గని కార్మికుల శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సత్తుపల్లి, ఇల్లందు రెండు మైన్‌లను ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ ఇవ్వడం జరిగిందని, ఈ టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సమ్మెచేసి హక్కులు సాధించుకుంటామన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఇన్‌చార్జి చిప్ప నర్సయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, మీనుగు లక్ష్మీనారాయణ, ఎస్ నాగేశ్వరరావు, చిప్పరి శ్రీహరి, వీ రాజేందర్, పార్వతి సురేశ్, తదితరులు పాల్గొన్నారు.